

యూనివర్సిటీల్లో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ 2లో

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com




పోర్చుగల్ పర్యటనలో రాష్ట్రపతి ముర్ము 2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 09-04-2025 | సంపుటి : 15 | సంచిక : 252 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# రెండు రోజుల్లో పెద్ద బండారం!


- తెలంగాణలో అవినీతి బాగోతం బయటపెడతానన్న కెటిఆర్
- 25 వసంతాలు పూర్తి చేసుకున్న పార్టీ బిఆర్ఎస్
- తెలుగు రాష్ట్రాల్లో టిడిపి తరవాత తమదే సీనియర్ పార్టీ
- ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు నిర్ణయం
- రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం
- సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విద్యార్థులే పోరాడారు
- కేసీఆర్‌పై కేసులు ఎలా పెట్టాలన్న ఆలోచనలో ప్రభుత్వం
- మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ ఉపనేత కెటిఆర్



హైదరాబాద్- నీలగిరివార్త : తెలుగునాట విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీడీపీ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా.. ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను.. ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించింది. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా పార్టీ చరిత్రలో ఈ సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తాం. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటాం. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయి. ప్రతినెల ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం గతంలో మా పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేస-ులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై

మిగతా 2వ పేజీలో...

# వారికి ఉరే



- దిల్‌సుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు
- బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు
- ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
- అప్పీల్‌ను తిరస్కరిస్తూ ఉరిశిక్ష వేసిన హైకోర్టు

హైదరాబాద్- నీలగిరివార్త : దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం సమర్థించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి

మిగతా 2వ పేజీలో...

## ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదు

- హైకోర్టు తీర్పును స్వాగతించిన కిషన్ రెడ్డి



హైదరాబాద్- నీలగిరివార్త : మారణహోమాన్ని సృష్టించిన దోషులకు ఉరే సరైన శిక్ష అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దిల్‌సుఖ్ నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై స్పందించిన కిషన్ రెడ్డి.. ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని చెప్పారు. 12 ఏళ్లుగా ఈ ఘటన ఓ పీడకలలా వెంటాడుతోందని, ఈ తీర్పుతో బాధిత కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నానని తెలియజేశారు. బాధిత


మిగతా 2వ పేజీలో...



## కెటిఆర్ అరెస్ట్ కాకుండా రేవంత్ అడ్డుపుల్ల

- కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణ

2లో



## కొత్త సరుకు!

- తెలంగాణలో మరో 604 కొత్త మద్యం బ్రాండ్లు
- దరఖాస్తు చేసుకున్న వివిధ తయారీ కంపెనీలు

2లో

## ఎస్సీ,ఎస్టీ, బిసిల పట్ల వివక్ష

**బిసిలకు జరుగుతున్న అన్యాయంపైనే నా గళం పూలే విగ్రహ ఏర్పాటుపై 11లోగా ప్రకటన చేయాలి ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత డిమాండ్**



హైదరాబాద్- నీలగిరివార్త : దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల జరుగుతున్న వివక్షను అడ్డుకోవాల్సి ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీల హక్కుల కోసం ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన దీక్షలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇది ప్రజాస్వామ్య దేశమా? అనే ప్రశ్నలను ఆమె సంధించారు. శ్రీరామనవమి సందర్భంగా రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే టికారాం జుల్లి రామాలయాన్ని దర్శించుకెళ్తే, ఆలయం మైలపడిందని అభిప్రాయ పడుతూ సంప్రోక్షణ చేపట్టిన దళిత వ్యతిరేక వర్గాల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దౌర్భాగ్యమైన ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే, ప్రజాస్వామ్యం, సమానత్వం, సోదరభావం అన్నది కేవలం మాటలకే పరిమితవ-ువుతోందని ఆమె వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవానికి దేశపు గౌరవనీయ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రపతి గిరిజన

మిగతా 2వ పేజీలో...

## జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్రలు

- పటేల్ సిద్ధాంతానికి ఆర్ఎస్ఎస్ భావజాలం వ్యతిరేకం
- మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి
- పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు
- కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం



అహ్మదాబాద్- నీలగిరివార్త : సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వార-సత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా-ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో

మిగతా 2వ పేజీలో...

## సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

- పవన్ తనయుడు మార్క్ శంకర్‌కు గాయాలు
- సింగపూర్ పయనమైన ఏపీ డిప్యూటీ సీఎం



2లో

## అచ్చంపేట ఎస్‌బిఐలో భారీ అవినీతి

- రైతుల ఖాతాల నుంచి కోటిన్నర కాజేసిన ఉద్యోగి
- పోలీసులకు ఫిర్యాదుతో ఉద్యోగి సస్పెన్షన్

2లో




## అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

- నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

వక్ఫ్ చట్టానికి రాజముద్ర పడింది. వెంటనే చట్టం అమల్లోకి వచ్చింది.


2లో



## మియాపూర్‌లో లారీ బీభత్సం

- పోలీసులపైకి దూసుకొచ్చిన లారీ
- ప్రమాదంలో హోంగార్డు మృతి

2లో



నీలగిరి వార్త
బుధవారం
09- 04- 2025

## పోర్చుగల్ పర్యటనలో రాష్ట్రపతి ముర్ము



**లిస్బన్ :** పోర్చుగల్- భారత్ ద్వైపాక్షిక సంబంధాలు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము పోర్చుగల్ పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా పోర్చుగల్ అధ్యక్షుడు మార్సెలో రెబెలో డి సౌసా సోమవారం సాయంత్రం లిస్బన్‌లోని పలాసియో డా అజుడాలో విందు ఏర్పాటు- చేశారు. ఈ విందుకు ద్రౌపది ముర్ము మాజరయ్యారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి భవన్ వెల్లడించింది. ఈ సందర్భంగా 'పోర్చుగల్ – భారత్ ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలకు 50 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు విభిన్న రంగాలలో సహకరించుకుంటూ డైనమిక్ భాగస్వామంగా పరిణామం చెందేందుకు దృఢంగా ఉన్నాయి అని ముర్ము నొక్కి చెప్పారు.

## కెటిఆర్ అరెస్ట్ కాకుండా రేవంత్ అడ్డుపుల్ల

- కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణ

**హైదరాబాద్- నీలగిరివార్త :**



భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జైలుకు వెళ్లకుండా సీఎం రేవంత్‌రెడ్డే కాపాడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఇంతకాలం అయినా కేసులు పెట్టి ఎందుకు విచారించడం లేదో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశా-రు.కేటీఆర్, రేవంత్ ఏకమై భాజపాను దెబ్బ తీసేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పై చెన్నైలో జరిగిన సమావేశానికి కేటీఆర్, రేవంత్ రెడ్డి కలిసే వెళ్లారు. హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశానికీ ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, భారాస ఎంపీలతో ఓటు వేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఇద్దరూ కలిసే మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్‌ను కాపాడేందుకే కేటీఆర్ భారాస అభ్యర్థిని బరిలోకి దించలేదు. తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు. హెచ్‌సీయూ భూములపై సీబీఐ విచారణకు సిద్ధమా? భూదందా, అవినీతిపరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కేంద్రంలో ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు.

## అచ్చంపేట ఎస్‌బిఐలో భారీ అవినీతి

- రైతుల ఖాతాల నుంచి కోటిన్నర కాజేసిన ఉద్యోగి
- పోలీసులకు ఫిర్యాదుతో ఉద్యోగి సస్పెన్షన్

**అచ్చంపేట- నీలగిరివార్త :** నాగర్ కర్నూల్ జిల్లాలో ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ చేతివాటం వెలుగుచూసింది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం కేంద్రంలోని ఎస్ బిఐ ఉద్యోగి బాగోతం వెలుగులోకి వచ్చింది. 45 మంది రైతుల ఖాతాల నుంచి కోటిన్నర రూపాయలను బ్యాంకు ఉద్యోగి కిరణ్ తన ఖాతాకు మళ్లించాడు. దీంతో రైతులు తమ ఖాతాల నుంచి డబ్బులు మాయం కావడంతో బ్యాంకు మేనేజర్ కు సమాచారం ఇవ్వడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బ్యాంకు ఉన్నతాధికారుల కిరణ్‌ను సస్పెండ్ చేశారు. రైతుల నిలదీతతో డబ్బులు తిరిగి జమ చేస్తామని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. చేతివాటం ప్రదర్శించి కోట్లు కొల్లగొట్టిన ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగి కిరణ్, బ్యాంకు ఖాతాదారులైన 45 మంది రైతుల సొమ్ము కోటిన్నర తన ఖాతాలోకి మళ్లించుకున్నాడు. తమ ఖాతాల్లోని డబ్బు మాయం అవడంపై రైతులు బ్యాంకు మేనేజర్ ను నిలదీశారు. ఏవో కారణాలు చెప్తూ.. నేడు, రేపు అంటూ తప్పును కప్పిపుచ్చేందుకు బ్యాంకు మేనేజర్ ప్రయత్నం చేశాడు. రైతులు నిలదీయడంతో త్వరలోనే డబ్బులు ఖాతాలో జమ చేస్తానని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. రోజులు గడుస్తుండడంతో ఆందోళనకు గురైన ఖాతాదారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిపారు. రైతుల సొమ్ము కోటిన్నర తన ఖాతాలోకి మళ్లించుకున్న ఉద్యోగి కిరణ్ ను అధికారులు సస్పెండ్ చేశారు.

## మియాపూర్‌లో లారీ బీభత్సం

**పోలీసులపైకి దూసుకొచ్చిన లారీ.. ప్రమాదంలో హోంగార్డు మృతి**

**హైదరాబాద్ - నీలగిరివార్త :** మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద లారీ బీభత్సం సృష్టించింది. విధుల్లో ఉన్న ముగ్గురు ట్రాఫిక్ కానిస్టేబుళ్లపైకి లారీ దూ-సుకెళ్లింది. దీంతో ఒకరు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళు సింహాచలం, రాజవర్ధన్, విజేందర్ సోమవారం రాత్రి 11 గంటల సమ-యంలో మెట్రో స్టేషన్ పిల్లర్ నంబర్ 600 వద్ద విధులు నిర్వహిస్తున్నారు. నో ఎంట్రీ వాహనాలను నియంత్రిస్తున్నారు. అదే సమయంలో కూకట్‌పల్లి భరత్ నగర్‌లో బియ్యం బస్తాలను అన్‌లోడ్ చేసిన ఓ లారీ.. మియాపూర్ వైపు అతివేగంగా వచ్చి ట్రాఫిక్ బూత్‌ను ఢీకొట్టింది. దీంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై పడింది. దీంతో హోంగార్డు మృతి చెందాడు. లారీ దూసుకు రావడంతో ట్రాఫిక్ విధుల్లో ఉన్న రాజవర్ధన్, వికేందర్, సింహాచలం తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం వీరిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సింహాచలం మృతి చెందాడు. మరో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

**నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** వక్ఫ్ చట్టానికి రాజముద్ర పడింది. వెంటనే చట్టం అమల్లోకి వచ్చింది. పార్లమెంటులో గత వారం ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారంనాడు ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణం ఈ చట్టం అమల్లోకి వచ్చినట్టు మైనారిటీ- వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. గత వారంలో పార్లమెంటు- ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు-2025పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న సంతకం చేశారు. దాంతో వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో, రాజ్యసభల్లో చర్చ అనంతరం ఏప్రిల్ 4న ఓటింగ్ జరగడంతో రెండు సభల్లోనూ బిల్లు నెగ్గింది. లోక్‌సభలో 288-232, రాజ్యసభలో 128-95 ఓట్ల తేడాతో బిల్లు గట్టెక్కింది. తరవాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది.

## కొత్త సరుకు!

**తెలంగాణలో మరో 604 కొత్త మద్యం బ్రాండ్లు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** రాష్ట్రంలో మద్యం ఆదాయం పెరగడంతో ఇప్పుడు కొత్త బ్రాండ్లు కూడా రాబోతున్నాయి. మద్యం సరఫరా చేసేందుకు 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు తెలంగాణ అబ్కారీ శాఖ వెల్లడించింది. ఇందులో 331 రకాల స్వదేశీ లిక్కర్ బ్రాండ్లు కాగా.. 273 రకాల విదేశీ లిక్కర్ బ్రాండ్లకు దరఖాస్తుల వచ్చాయని పేర్కొంది. 47 కొత్త కంపెనీల నుంచి 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా.. 45 పాత కంపెనీల నుంచి 218 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపింది. తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల అనుమతి కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసినట్లు అబ్కారీ శాఖ తెలిపింది.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ

- స్లాట్ రిజిస్ట్రేషన్‌తో త్వరగా రిజిస్ట్రేషన్లు
- తొలిదశలో 22 కార్యాలయాల్లో 10 నుంచి అమలు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**



రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా సేవలు అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ కొనసాగుతున్నదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి వేచిచూడాల్సిన అవసరం లేకుండా, కేవలం 10-15 నిమిషాల్లో ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నామని ప్రకటించారు. మొదటి దశగా రాష్ట్రంలోని 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 22 కార్యాలయాల్లో ఈ విధానం ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రానుంది. హైదరాబాదులో ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట వంటి ప్రాంతాల్లో ప్రారంభించనున్నారు. ఒకేసారి ఎక్కువ దస్తావేజులు సమర్పించడం వల్ల జరిగే జాప్యాన్ని నివారించేందుకు ప్రతి కార్యాలయంలో పని వేళలను 48 స్లాట్లుగా విభజించారు. ప్రజలు స|గషసశషు.షు|శెగశశ.గు. వెబ్‌సైట్ ద్వారా అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత సమయంలో హాజరై రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు. అత్యవసరంగా రాబోయే వారికి ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య ఐదు వాక్-ఇన్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉంటు-ంది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అధిక రద్దీ ఉన్న కార్యాలయాలకు అదనపు సబ్-రిజిస్ట్రార్లను నియమించనున్నట్లు మంత్రి తెలిపారు. ఉదాహరణగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్లు నియమించబడ్డారు. తద్వారా అక్కడ 144 స్లాట్లు అందుబాటులో ఉంటాయి. పని భారాన్ని సమతుల్యం చేయడం కోసం, అధిక రద్దీ ఉన్న మరియు తక్కువ రద్దీ ఉన్న కార్యాలయాల పరిధిని సమీక్షించి విలీనం చేస్తామని, మొదటగా చంపాపేట – సరూర్ నగర్ కార్యాలయాలను విలీనం చేస్తున్నట్లు మంత్రి వివరించారు.

# రెండు రోజుల్లో పెద్ద బండారం!

మొదటిపేజీ తరువాయి..

కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూ-పాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టు-కున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి కోసం మార్చి 25 న పోలీసులకు రిక్వెస్ట్ చేశాము.. తొందరగా అనుమతి ఇవ్వండని నిన్న నేను డీజీపీ తో కూడా మాట్లాడాను.. 3000 బస్సుల కోసం సజ్జనార్ ను అడిగామని తెలిపారు. మా పార్టీ చరిత్రలో ఇది మరో పెద్ద మీటింగ్ అవుతుంది.. రాబోయే సంవత్సరం పాటు- ప్రోగ్రాంలు చేస్తున్నాం.. కమిటీలు వేయడం, మెంబెర్ షిప్ లాంటివి వెంటనే మొదలు పెడతాం.. అధ్యక్ష ఎన్నిక పెండింగ్ లో ఉంది.. అందుకోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేస్తున్నాం.. జిల్లా పార్టీ కార్యాలయాల్లో 6 నెలల పాటు ప్రోగ్రాంలు చేస్తాం.. జూన్, జులై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారు అనుకుంటున్నాము.. మేము రెడీగా ఉన్నాం.. కేంద్రం పెట్రోలియం చార్జీలు పెంచిన దానిపై కొట్లాడతాం.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడు.. లగచర్ల ఘటనలో కూడా రైతుల దగ్గర నుంచే నిరసన మొదలైంది.. భూముల విషయంలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారు.. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు.. అది మేము స్వాగతిస్తున్నాం..ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అన్నట్లేనా.. 100 ఎకరాలు చదును చేయడం వల్ల.. అక్కడ దిక్కు లేక రోడ్ల మీదకు జంతువులు వస్తున్నాయని వెల్లడించారు. 16 నెలలుగా మేము ప్రధాన ప్రతిపక్షంగా మా పని మేము చేస్తున్నాం.. అని అన్నారు.

# వారికి ఉరే

మొదటిపేజీ తరువాయి..

పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షా-రూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీరు-ను రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదు

మొదటిపేజీ తరువాయి..

కుటుంబాలకు మేము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాట ఇచ్చారు. దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. మారణహోమాన్ని సృష్టించిన ఉగ్రవాదులకు ఉరే సరైన శిక్ష అని తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం పేర్కొనడం ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని మరోసారి స్పష్టమైందని చెపా-్పరు. 12 ఏళ్లుగా ఓ పీడకలలా వెంటాడుతున్న బాధితుల కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాటిచ్చారు. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను హైకోర్టు సమర్థించడం పట్ల బీజేపీ పార్టీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నాని కిషన్ రెడ్డి అన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు జీరో టోలెరెన్స్ విధానంతో మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. గత 11 ఏళ్ల బీజేపీ పాలనలో ఇలాంటి ఘటనలకు తావు లేదని తేల్చిచెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేశారు. ఉగ్రవాదాన్ని సంపూర్ణంగా నిర్మూలించే దిశగా మోదీ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో బుజ్జగింపు రాజకీయాలు ఏ మాత్రం ప్రోత్సహించకూడదని.. ఈ విషయాన్ని అన్ని రాజకీయపార్టీలు గుర్తుంచుకోవాలని సూచించారు. జాతీయ దర్యాప్తు సంస్థ సమగ్ర విచారణ చేసి, నిందితులను శిక్షించడంలో కీలకపాత్ర వహించిందని చెప్పారు. ఈ పేలుళ్ల సంఘటన దర్యాప్తు చేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. దేశ భద్రత కోసం అత్యంత ప్రాధాన్యం ఇస్తూ మరింత కఠిన చర్యలు ప్రభుత్వాలు అవలంబించాలని కిషన్‌రెడ్డి కోరారు.

# ఎస్సీ,ఎస్టీ, బిసిల పట్ల వివక్ష

మొదటిపేజీ తరువాయి..

మహిళ అయితే ఏమి? ఆమెను ఆహ్వానించకపోవడం బీజేపీ ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గం పట్ల తీసుకున్న దారుణ వైఖరని పేర్కొన్నారు. బీసీలకు కూడా ఈ దేశంలో ఇప్పటికీ అనేక అవమానాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నాం? అని కొంతమంది అడుగుతున్నారని, బీసీ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నా ఆవేశం, ఆవేదన ఇవి. రాజకీయ అవసరం కాదు, ఇది హక్కుల పోరాటం అని స్పష్టం చేశారు. ఈబ్ల్యూఎస్ అమలుతో 50శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తేసిన నేపథ్యంలో, కోర్టులు రిజర్వేషన్‌ను అడ్డుకునే అవకాశమే లేదని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు అర్హతకు తగ్గ రిజర్వేషన్లు ఇవ్వాలంటే ఇది సరైన సమయమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం పెట్టాలని తాము కోరుతున్నామని, ఇందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని అన్నారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఇది రాష్ట్రానికి ప్రమాదమని కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశా-రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు. ఇది రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత అన్నారు. ఇది పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే అనుముల పని అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పుదోవ పట్టించారని, బీసీకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.




సర్వే వివరాలను అసెంబ్లీలో పెట్టకుండా అధ్యయనం చేసిన తర్వాత రిజర్వేషన్ ఇస్తారట అని ఎద్దేవా చేశా-రు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేదని కవిత ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ ఆ వివరాలు వెల్లడించలేదని అన్నారు. ఆ వివరాలను వెల్లడించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని, అందుకు తాము కూడా కలిసి వస్తామని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ నేతలలాగా తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయ-బోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షకు కూర్చుంటామని అన్నారు. చట్టసభలు బిల్లులను ఆమోదించి నాలుగు వారాలైందని, ప్రస్తుతం ఆ బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఆ బిల్లులు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉన్నాయా.. లేదంటే రాష్ట్రపతికి పంపించారా..? అని నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అన్ని పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారని, కానీ ఇప్పటివరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని ఆరోపించారు. బీజేపీతో రేవంత్‌రెడ్డికి లాలూచీ ఉన్నదని, బీజేపీని కాపాడటం కోసమే కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని ఆరోపణలు చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి బదులు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారని, ఆ ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారని, కానీ చివరికి ఆయన రాలేదని కవిత చెప్పారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారని, ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో చెప్పాలని అన్నారు. రేవంత్ సర్కారుకు చిత్తశద్ధి ఉంటే కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టాలని,ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటు-పై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

## యూనివర్శిటీల్లో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

**హైదరాబాద్- నీలగిరివార్త :** దతెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పునర్నిర్మాణం వైపు ప్రజా ప్రభుత్వం బలమైన అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ట్విట్టర్ వేదికగా ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు విడుదల చేసినట్టు తెలిపారు. ఈ ప్రక్రియను 15 సంవత్సరాల పాటు- నిర్వహించకపోవడం నిజంగా షాకింగ్ అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ పాలనలో విద్య రంగం పట్ల చూపిన నిర్లక్ష్యం పేద బిడ్డల భవిష్యత్‌ను దెబ్బతీసిందని సీఎం విమర్శించారు. ఇది క్షమించలేని నేరమని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో గత ప్రభుత్వం విఫలమైన తీరు రాష్ట్రం అభివృద్ధికి అడ్డు పడిందని చెప్పారు. ఈ మేరకు జరిగిన పొరపాట్లను గుర్తిస్తూ, సరిచేస్తూ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో గల ఖాళీలను నింపుతూ, నాణ్యతగల బోధనకు అవసరమైన మానవ వనరులను సమకూర్చే దిశగా ఈ చర్యలు ఎంతో కీలకమని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుల భర్తీతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు కొత్త ఊపిరి లభించనుంది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ఇది కీలక దశగా మారనుంది. ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థు లకు ఇది ఒక రకం న్యాయం కూడా. విద్యారంగాన్ని బలోపేతం చేయడమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మించిన దారి అంటూ, ముఖ్యమంత్రి పేర్కొంటూ ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## వృద్ధిరేటులో వెనకబడ్డ తెలంగాణ

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్- నీలగిరివార్త :** దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉందని హరీష్ రావు పేర్కొన్నారు. 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు. కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామ-ర్థ్యం తగ్గిపోయింది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టు-బడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవాల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.



## జాతీయ నేతలపై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రంగా విమర్శించిందని గుర్తు చేశారు. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగి-స్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు. దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్య్ర సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు. మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సోనియా, రాహుల్, కెసి వేణుగోపాల్, దిగ్విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

- పవన్ తనయుడు మార్క్ శంకర్‌కు గాయాలు
- సింగపూర్ పయనమైన ఏపీ డిప్యూటీ సీఎం

**అమరావతి- నీలగిరివార్త :**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడ్డాడు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈవిషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన చోటు-చేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు- సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. పవన్ కుమారుడు మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో చికిత్స అందుతోంది. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పవన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. కార్యక్రమాలను రద్దు చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. ఇచ్చినమాట ప్రకారం గిరిజనులను కలిసి వెళ్తానని పవన్ చెప్పారు. మంగళవారం ప్రారంభించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తిచేసి వెళ్తానన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటన ముగిసిన తర్వాత పవన్ సింగపూర్ వెళ్లనున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త





## ప్రజా పాలనలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి



దేవరకొండ నీలగిరి వార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం కార్యక్రమంను దేవరకొండ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రధాత, నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు నేడు గుండ్లపల్లి మండల ప్రతాప్ నగర్ గ్రామ పంచాయతీ లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మి-తిరుపతి మరియు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ విచ్చేసి లబ్ధి దారులకు సన్నబియం అందించటం జరిగింది. అలాగే వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం పేదలకు వరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సెక్రటరీ శిరీష,గ్రామ మాజీ ఉప సర్పంచ్ అర్జునయ్య,మధుసూదన్ రెడ్డి,బిచ్చాలు, లాలు నాయక్, రెడ్యా నాయక్,బద్దు నాయక్, బాలకృష్ణ,చంద్రశేఖర్,పాతూకుల మల్లేష్, లోక్య, సంతోష, బహుగునా సత్తాయ్య, కిషన్, గోపాల్, హర్యా,మధు, సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ గణేష్ డీలర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ అద్భుత విజయానికి ఎస్ డి ఎం ప్రశంసలు

**బ్రాంచ్ మేనేజర్ ఏబీఎన్ ను సన్మానించిన ఎస్ డి ఎం మధుసూదన్ రావు**

**ఎస్ డి ఎంను శాలువతో సన్మానించిన సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ 2024-25 సంవత్సరంలో దేవరకొండ బ్రాంచ్ డివిజన్ లోనే ఆరు పిల్లర్లను పూర్తి చేసి అద్భుతమైన విజయాన్ని సాధించిందని సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన దేవరకొండ బ్రాంచ్ ని ఆకస్మికంగా సందర్శించి ఆరు పిల్లర్స్ పూర్తి చేసిన సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఎస్.రాముచౌహాన్ని, ఏబీఎన్ డి.మునినాయక్ ని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్డిఎం గారు మాట్లాడుతూ దేవరకొండ బ్రాంచ్ డివిజన్లోని అన్ని బ్రాంచీలకు ఆదర్శంగా ఉండాలన్న ఉద్దేశంతోనే తొలుత దేవరకొండ బ్రాంచ్ ని సందర్శించామని, దేవరకొండ బ్రాంచ్ ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని వచ్చే ఆర్థిక సంవత్సరంలో (2025-26) అన్ని పిల్లర్లు పూర్తి చేసే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బ్రాంచ్ ఆరు పిల్లర్లు పూర్తి చేయడంలో కీలక భూమిక పోషించిన సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్.రాము చౌహాన్ ప్రేరణను ఈ సందర్భంగా అభినందించారు. అదేవిధంగా ఈ విజయంలో కీలక భూమిక పోషించిన ప్రతి ఒక్కరిని ఎస్డిఎం పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. అనంతరం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ యస్.రాముచౌహన్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఇదే స్ఫూర్తితో ఏడు పిల్లలను పూర్తి చేసి ఆలిండియాలోనే దేవరకొండ బ్రాంచ్ ను నెంబర్ వన్ ఉండే విధంగా కృషి చేస్తామని, అందుకు ఎస్డిఎం మనకు అందించిన స్ఫూర్తి ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సరంలో తొలిసారిగా విచ్చేసిన ఎస్డిఎంను, మార్కెటింగ్ మేనేజర్, సేల్స్ బృందాన్ని దేవరకొండ బ్రాంచ్ తరపున అభినందనలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయంలో సహకారం అందించిన డెవలప్మెంట్ ఆఫీసర్లు, క్లాస్ 1 ఆఫీసర్స్, క్లియా ఏజెంట్లు, డైరెక్ట్ ఏజెంట్లు, ఏజెంట్ మిత్రులు, స్టాఫ్ మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఈ ఏడాది ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మన దేవరకొండ బ్రాంచి ప్రతిష్టను మరింత ఇనుమడింపజేయాలని ఈ సందర్భంగా ఎస్ బి ఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ మార్కెటింగ్ మేనేజర్ త్రిపాటి సేల్స్ మేనేజర్స్ వివిఎన్ రావు రాజు ప్రొడక్ట్ మేనేజర్ వెంకన్న కార్యాలయ సిబ్బంది ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.**

**సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించాలానే సంకల్పంతో రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా అన్నారు. మంగళవారం సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో ఎన్ డిసిఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల లో ధాన్యం విక్రయించుకోని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,320, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2,300 మద్దతు ధర ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు. పది సంత్సరాల పాలనలో బిఆర్ఎస్ పార్టీ చేయని అభివృద్ధి ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రవాణా తో పాటు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తమ దృష్టికి తీసుకువస్తే తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్యను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. అదే విధంగా నిరుపేదలు సైతం ఉన్నత వర్గాలు తినే సన్న బియ్యం తినిపించాలనే సంకల్పం తో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బాలకృష్ణ, ఏపిఎం రణపంగి వెంకయ్య, సిసి సైదులు, ఏఈఓ స్వాతి, కార్యదర్శి జోష్న, కుంచం అంజయ్య, వాంకుడోత్ బాలాజీ, ఉపేందర్, నకిరెకంటి సతీష్, గోపాల్ రెడ్డి, చింత శ్రీను, పిల్లల రమేష్ నాయుడు, యాట ఉపేందర్, కర్ణాకర్ రెడ్డి, ధర్మానాయక్, గుండా ఉదయ్, దాసరి శ్రీను, సూరారపు రమేష్, గైని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ దేవరకొండలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

- పీఎం శ్రీ పాఠశాలకు ఎంతో దోహదపడుతుంది
- విద్యార్థులకు విజ్ఞాన వినోద యాత్రలు
- కంప్యూటర్ డిజిటల్ క్లాసులు
- ముఖ్య అతిథులను సన్మానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు
- పి ఎం శ్రీ లో వివిధ పోటీలు బహుమతులు అందజేత
- ఉజ్వల భవిష్యత్తుకు సిపిఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ దేవరకొండ
- సద్వినియోగం చేసుకోవాలని తెలిపిన ముఖ్య అతిథులు
- ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ దేవరకొండ సిఐ నరసింహులు



దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులతో పాటు ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ , దేవరకొండ సీఐ నరసింహులు మాట్లాడుతూ పీఎం శ్రీ కి ఎన్నికైన పాఠశాలకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ పాఠశాల సుదీర్ఘ సంవత్సరాల చరిత్ర కలదని తాను సైతం ఈ పాఠశాలలో విద్యను అభ్యసించారని ఇప్పటికే అనేకమంది ఉన్నత స్థితిలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమించి కృషి చేస్తున్నారని విద్యార్థులు ఉపాధ్యాయుల బోధనతో ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని తెలిపారు. అనంతరం చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీలలో విజేతలు అయినటువంటి విద్యార్థులకు బహుమతులను ముఖ్య అతిథుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏ మాతృనాయక్, ఎన్ గోవర్ధన్, సాగర్, నరసింహారెడ్డి, రేబాక, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు షబానా బేగం విద్యార్థుల తల్లిదండ్రులు కాలిక్, చాంది ,హేమలత, ప్రధాన ఉపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్‌లకు పాల్పడిన,ప్రోత్సహించిన కఠినంగా వ్యహరిస్తాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఎవరైన క్రికెట్, ఇతరత్ర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువత బెట్టింగ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కె ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్‌ల్కెన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తి గా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని. ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపిఎల్ సిజన్ ప్రారంభం అయింది. ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ సిజన్ ప్రారంభమయ్యే నాటి నుండి ఇప్పటి వరకు మొత్తం నాలుగు నాలుగు కేసుల్లో తొమ్మిది మందిని అరెస్టు చేయడంతో వీరి బ్యాంక్ ఖాతాల్లో సూమారు 42లక్షల 68వేల మూడు వందల రూపాయల వరకు లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించారు. ప్రధానంగా క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో

వరంగల్ పోలీస్ కమిషనరెట్ పోలీసులు తొలిసారిగా క్రికెట్ బెట్టింగ్ బుకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన వీరమణికుమార్‌ను అరెస్టు చేయడం జరిగింది. ఈ నిందితుడి బ్యాంక్ ఖాతాల్లో సుమారు మూడున్నర కోట్ల రూపాయల సంబంధించిన లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించడం జరిగిందని. ఇకపై ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసు కమిషనర్ వెల్లడిరచారు.

## బల్దియా ప్రధాన కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మేయర్

**మేయర్ ఛాంబర్ ప్రాంతంలోని సెల్లార్‌తో పాటు వివిధ సెక్షన్ల సందర్శన సిబ్బంది విధి నిర్వహణను అడిగి తెలుసుకున్న మేయర్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



బల్దియా ప్రధాన కార్యాలయంలో మంగళ వారం నగర మేయర్ గుండు సుధారాణి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ ఛాంబర్ కింది వైపున గల సెల్లార్ ఏరియాతో పాటు కార్యాలయం లోని ఇన్ వార్డ్ కంట్రోల్ రూమ్ ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ జనన మరణ ధృవీకరణ సెక్షన్ పెన్షన్ సెక్షన్ అకౌంట్స్ సెక్షన్ లలో క్షేత్ర స్థాయి లో పర్యటించి జాబ్ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ ఛాంబర్ ఉన్న సెలార్ ప్రాంతంలో మేయర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి అక్కడ పార్కింగ్ చేసి ఉన్న వాహనాల సమాచారాన్ని అడిగి తెలుసుకొని కార్యాలయ సిబ్బంది కార్పొరేటర్ల వాహనాలు కాకుండా ఇతర ప్రయివేట్ వాహనాలు సెల్లార్‌లో పార్కు చేయడానికి వీలు లేదని అన్నారు. సెల్లార్‌లో ఉన్న చెత్త.వెంటనే తొలగించాలని ఆదేశించారు. అనంతరం ప్రధాన కార్యాలయంలోని ఇన్ వార్డులో సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి వారు చేపట్టే జాబ్ చార్ట్‌ను అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించకుండా సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు.

ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ను సందర్శించి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారుల కు వచ్చే అనుమానాలను ఏ విధంగా నివృత్తి చేస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బర్త్ డెత్ సెక్షన్ లో పర్యటించి జనన మరణ నమోదు సంబంధించిన ఆఫ్ లైన్ ఆన్ లైన్ రికార్డుల ను పరిశీలించి నిబంధనల ప్రకారం విధిగా నిర్వహించాలని, నాన్ అవలబిలిటీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునే దరఖాస్తు లతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ అందించే సర్టిఫికెట్ల సంబంధిత సమాచారాన్ని నమోదు చేస్తూ రికార్డు నిర్వహించాలని మేయర్ అన్నారు. అనంతరం పెన్షన్ సెక్షన్ ను సందర్శించి బల్దియా తరఫున ఎంతమందికి పెన్షన్ అందజేస్తున్నారు? ఎంతమంది కొత్తగా నమోదు చేసుకున్నారు? సంబంధిత సమాచారాన్ని సూపరింటెంట్ ను అడిగి తెలుసుకున్నారు ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ లో సిబ్బందికి కేటాయించిన విధి నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణలో గల షి టాయిలెట్ ప్రాంతాన్ని మేయర్ పరిశీలించారు.అనంతరం అన్ని విభాగాల అధికారులతో మేయర్ సమావేశమై ఆకస్మికంగా తనిఖీలో గుర్తించిన ఇంజనీరింగ్ పనులు, పరిపాలన భవనాన్ని కలరింగ్ చేయాలని ఆదేశించారు. కార్యాలయంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని అన్నారు. సిటిజన్ చార్టర్ ఖచ్చితంగా అమలు చేస్తూ నగర ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం నిర్వహిస్తున్న కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ, నవీకరణ పనులను మేయర్ పరిశీలించి సమర్థంగా నిర్వహించుటకు ఇంజనీరింగ్ అధికారులు,ఏజెన్సీ ప్రతినిధులకు మేయర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఏం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లు రమేష్ లక్ష్మా రెడ్డి జే ఏ ఓ జగదీశ్వరి సూపరిండెంట్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం

**పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రవీందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి**

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సం విధాన్ కార్యక్రమాన్ని 29, 11, డివిజన్ల లో స%శీ%యుక్తంగా పాపయ్యపేట మసీద్ వద్ద నుండి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, సంయుక్తంగా ప్రారంభించినారు ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ సందర్భంగా భారతదేశానికి గాంధీజీ చేసినటువంటి సేవలు, అదేవిధంగా రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సేవలు, రాహుల్ గాంధీ పిలుపుమేరకు జై సం విధాన్ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని అన్ని డివిజన్లో చేయడంలో భాగంగా ఈరోజు వరంగల్ లోని ఈ రెండు డివిజన్లో నిర్వహించడం జరుగుతుందని దీనివలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలియజేసినరు. అదేవిధంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళల కొరకు ఎన్నో పథకాలు ఏర్పాటు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ సందేశాన్ని తెలియజేస్తూ ప్రతి ఇంట్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం తెలియజేస్తూ ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కోరినారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మెన్ అజీజ్ ఖాన్, 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్, విద్యాసాగర్,రెండు డివిజన్లలోని ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గోల్కొండ సాంబయ్య,, శ్రీరాముల సురేష్, గన్నారపు కమల్, బొమ్మసురేష్ , బుర్ర శ్రవణ్, ఇల్లందుల శశిధర,శ్రీనివాస్, నాగమణి, స్వరూప, మైనార్టీ నాయకులు ఎండి రఫీక, రెహమాన, యాసీన్ సాబ,రెండు డివిజన్లో నుండి పెద్ద ఎత్తున మహిళలు పురుషులు కార్యకర్తలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# భర్త, అత్త వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి



అత్త భర్త వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కమలాపురం మండలం దేశరాజుపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామోజు రమేష్ చారికి కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణానికి చెందిన శ్రీ రామోజు హిమబిందు వయసు 36 తో 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది వివాహ అనంతరం మండలంలోని సూరారం గ్రామంలో గోల్డ్ స్మిత్ గా పనులు చేస్తూ అక్కడే స్థిరపడ్డారు వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె కలదు మృతురాలి అత్త లక్ష్మి భర్త రమేష్ లు ఆమెను మానసికంగా వేధింపులకు గురి చేసినారు ఈ క్రమంలో వారి వేధింపులు భరించలేక మనస్థాపానికి గురై ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది మృతురాలి తండ్రి సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ సివిల్ ఆస్పత్రికి తరలించినారని పేర్కొన్నారు.

# బీసీ సంఘం నుండి వట్లంగారి దత్తు తొలగింపు

**వనం గంగాధర్**

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ బాన్సువాడ మండల కేంద్రానికి చెందిన వట్లంగారి దత్తు అనే వ్యక్తి బీసీ సంఘం పేరుతో జిల్లాలోని పాఠశాలలు,కాలేజీలు,హాస్టల్ మరియు ఇతర సంస్థల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు తెలిసిందని,అతను గత 10 సంవత్సరాల్లో ఎప్పుడూ బీసీ సంఘం కార్యక్రమంలో పాల్గొనలేదని తెలిపారు.కేవలం వసూల్లే లక్ష్యంగా తిరుగుతున్న దత్తు కి బీసీ సంఘానికి ఎలాంటి సంబంధం లేదు.ఎక్కడైనా బీసీ సంఘం పేరు చెప్పి వసూళ్లకు పాల్పడితే తమకి సమాచారం ఇవ్వాలని,లేదా పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు చేయాలని కోరుతున్నాం.త్వరలోనే బాన్సువాడ లో బీసీ విద్యార్థి, యువజన, సంక్షేమ సంఘాల కొత్త కమిటీలు వేస్తున్నామని ఎవరైన ఉంటే సంప్రదించగలరని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డా.నాగరాజ్ గౌడ్,జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,విద్యార్థి సంఘం అధ్యక్షులు నీల నాగరాజు,ప్రధాన కార్యదర్శి దయాకర్, ఉపాధ్యక్షులు నిశాంత్ గౌడ్, సాయిలు,సంజీవ్,రమాకాంత్,శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ నిర్ణయం పేద ప్రజలకు వరం

**పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం**



నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :ఏప్రిల్ 8:

తెలంగాణ రాష్ట్ర%శీ% తెల్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం ప్రజా ప్రభుత్వం నిర్ణయం పేదలకు వరం అని అన్నారు. అంతర్గా%శీ% మండలం పొట్యాల గ్రామం లో తాజా మాజీ సర్పంచ్ నీరజ వెంకటేష్ ఆధ్వర్యంలో, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథి గా అయోధ్య సింగ్ పాల్గొని బియ్యం పంపిణి చేసారు.వారు మాట్లాడుతూపేద ప్రజల ఆహార భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రజల దాకా చేరవేసేందుకు, మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేస్తుండడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మహిళలు, పెద్దలు రాజ్ ఠాకూర్ కి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రజల సంక్షేమమే మా కుటుంబానికి ప్రధాన ధ్యేయం అని అన్నారు. రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి పాటు పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్,ఉరిమెట్ల రాజలింగు,కొత్తపల్లి రాజు, శ్రీహరి, శ్రీను, సంతోష్, శ్రీనివాస్, శ్యామ్,స్థానిక నాయకులు, వాలంటీర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఇంద్రకరణ్ రెడ్డి

**బిక్కనూర్ మండలంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం**



వికనూర్ ఏప్రిల్ 08 (నీలగిరి వార్త)

బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని సొసైటీ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని, కాబట్టి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు రాజా గౌడ్, సీఈవో మోహన్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ పై రాజకీయాలు వద్దు

**. రజతోత్సవ భారీ బహిరంగ సభతో బిఆర్ ఎస్ కు పూర్వ వైభోగం**

**. అపోహాలను నమ్మొద్దు అన్ని పర్మిషన్లతోనే సభ నిర్వహణ**

**. బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తిక్**

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి



బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు లేవని పూర్తిగా పర్మిషన్ తోనే సభ జరుగుతుంది అన్నారు బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తిక్ మంగళవారం రోజున మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నీళ్లు ,నిధులు, నియామకాల,కోసము ఏర్పడిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి సుదీర్ఘ కాలము కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం 9 సంవత్సరాల పాటు కెసిఆర్ నాయకత్వంలో పాడిపంటలతో సమృద్ధిగా అభివృద్ధి చెందిందని ఎలాంటి నీటి కష్టాలు ఇబ్బందులు కలగాకుండా విద్య , వైద్యము ,పారిశ్రామిక రంగాలలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర స్థానంలో నిలిచింది అని తెలిపారు మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంకు 16 నెలల పరిపాలన నిండక ముందే రాష్ట్రంలో కరువు తాండవించిందని ఎద్దేవా చేశారు కరువు కష్టాలకు కాంగ్రెస్ పార్టీతో విడదీయరాని బంధం ఉందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనకు వరకు కరువు కష్టాలు కేరాఫ్‌గా నిలిచిందని పేర్కొన్నారు 24వ వసంత పూర్తిచేసుకుని 25వ వసంతంలోకి అడుగు పెడుతున్న తరుణంలో రైతులకు పర్యావరణ ప్రకృ తికి ఎలాంటి విఘాతం కలిగించకుండా సభ నిర్వహణ ఏర్పాట్లు చేస్తుంటే జీర్ణించుకోలేని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ద్రోవ పట్టించడం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారనిఎటువంటి ఆటంకాలు సృష్టిం చిన సభ మరో కుంభమేళా తరహాలో జరగబోతుందని అన్నారు మళ్లీ అధికారంలోకి రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు.

# సంపన్నులతో సమానంగా పేదలకు సన్నబియ్యం పథకం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



సంపన్నులతో సమానంగా పేదలకు సన్న బియ్యం ను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా గాంధారి మండలం పెద్ద గుజ్జార్ తాండా లో బానోత్ సోఫీ, వినోద్ ఇంట్లో కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సన్నబియ్యం పథకం క్రింద పేద కుటుంబాలకు కూడా పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సన్న బియ్యం పేదలకు అందించాలనే ఉద్దేశ్యంతో అర్హత గల ప్రతీ ఒక వ్యక్తికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. సన్న బియ్యం అన్నం ఎలా ఉంది, కుటుంబం లోని వ్యక్తుల సంఖ్య, ప్రతీ నెల ఎన్ని కిలోలు వస్తున్నవి అని అడిగి తెలుసుకున్నారు. బానోత్ వినోద్ మాట్లాడుతూ ప్రతి నెల 30 కిలోలు వస్తున్నవని, గతంలో దొడ్డు బియ్యం వస్తే ఎవరం కూడా తినేవాళ్ళం కాదని, సన్నబియ్యంతో కుటుంబం లోని ప్రతీ ఒక్కరం తింటున్నాం అని తెలిపారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ , ఇతర అధికారులు భోజనం చేశారు. అనంతరం కుటుంబ ఆర్థిక పరిస్థితి, పిల్లల చదువు, వ్యవసాయ పనులు, రాబడి తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. తనకు బోర్ వెల్ మంజూరుకు సమస్య ఏర్పడిందని సమస్య పరిష్కరించాలని బానోత్ వినోద్ కలెక్టర్ ను కోరారు. సమస్య పరిష్కరించాలని ఆర్డీఓను కలెక్టర్ సూచించారు. మండలంలో రేషన్ కార్డుల సర్వే పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, ఎంపీడీఓ రాజేశ్వర్, తహసీల్దార్ రేణుక చౌహాన్, మండల పరిషత్ అధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఉపాధ్యాయులు ముందుకు రావాలి

**తాడ్వాయి మండల ఎంఈఓ రామస్వామి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :



తాడ్వాయి మండల కేంద్రంలో ఈ నెల 14వ తేదీ సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను మండల ఎంఈఓ రామస్వామి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామస్వామి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహం,అంబేద్కర్ యువజనసంఘాలు,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంఅభినందనీయమని మండలంలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వేసవి కాలం కావడం వలన తలసేమియా చిన్నారులకు కావలసిన రక్తం దొరకకపోవడంతో చిన్నారులు ఎవరు ఇబ్బందులకు గురవుతున్నారని అంబేద్కర్ జయంతి రోజున ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు వెంకటరమణలు పాల్గొన్నారు.

# తన కొమ్మని తనే నరుక్కుంటున్న వైనం(అధ్యక్షుడి వైఖరి మారాలి)

**ఘనంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం**

**స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లూరివేణు, మాజీ బెజ్జంకి నాగేష్..**





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని సూరారం గ్రామంలో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మండల కోఆర్డినేటర్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాజీ అధ్యక్షులు సంతాజి పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగేళ్లపల్లి రమేష్ మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావులకు ఘనంగా శాలువాతో సత్కరించి ఆహ్వానించరు ఈ సందర్భంగా చల్లూరి వేణు మాట్లాడుతూ పార్టీ కోసం పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా అహర్నిశలు పనిచేసిన వ్యక్తులు మండలంలోని అన్ని గ్రామాల నుండి పదుల సంఖ్యలో ఉన్నారు కానీ ఈరోజు పార్టీ అధికారంలోకి రాగానే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి దూకే వ్యక్తులకు ఇస్తున్న విలువలు ఎప్పటినుంచో పార్టీని పట్టుకొని పార్టీ జెండా పట్టుకుని పని చేస్తున్న కార్యక ర్తలకు నాయకులకు విలువ లేకుండా పోతుందని మండిపడుతున్నారు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటే పార్టీలోకి కొత్తగా వచ్చి పెత్తనం చెలాయించడం ఏంటని ప్రశ్నించారు ఇకనైనా పార్టీ అధ్యక్షుడు వైఖరి మార్చుకొని పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించాలి అని కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులకు గౌరవ మర్యాదలు ఇవ్వాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లూరి వేణు తో పాటు బెజ్జంకి నగేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు, హెచ్ సి యు భూములు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన వని చెప్పారు, కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ భూములు ఆక్రమించడానికి బిల్లు ప్రవేశపెట్టిందని ఆరోపించారు, ఆ భూములను ఆదాని అంబానీలకు అంటగట్టాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు, కేంద్ర మోదీ ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట తప్పిందన్నారు, ప్రతి వ్యక్తి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైంది అని ప్రశ్నించారు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కటిగా అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు, ఇటీవలే సన్న బియ్యం పంపిణీ చేసి దళితులతో కలిసి సహపంక్తి భోజనాలు చేస్తున్నామని చెప్పారు. అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కేంద్రంలో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్,ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల 17వ వార్షికోత్సవం

**పాల్గొన్న ప్రముఖ వ్యాపారవేత్తలు కంచర్ల బాలకిషన్ గుప్తా,ముత్యపు సుదర్శన్ గుప్తా**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి పట్టణంలో ఈరోజు డిగ్రీ కళాశాల 17వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ ఎల్లారెడ్డి వ్యాపారవేత్తలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ముత్యపు సుదర్శన్ గుప్తా పాల్గొనడం జరిగింది. ప్రోటోకాల్ ప్రకారం ఇద్దరు వ్యాపారవేత్తలు తీసుకోవడం జరుగుతుంది.

# అనాధవృద్ధునికి సపర్యాలు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరు బాగయ్య

నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-



కామారెడ్డి జిల్లాలో సర్కార్ దావఖానము ముందు దిక్కు మొకు తెలియని ఒక పెద్ద మనిషి కొట్టు మిట్టు లాడుతున్నారు బట్టల్లేకుండా మిట్టి ఎండలో కొట్టుమిట్టు లాడుతున్నారు అది చూసి చలించి పోయిన ఎమ్మార్పీఎస్ నాయకుడు భాగయ్య. ఎవలో గాని ఆయన బంధువుల గిట్ల ఉంటే ఇంటికి తీసుక పోగలరని కోరుతున్నాను అని. ఆ వృద్ధునికి నూతన వస్త్రాను ఇచ్చి. తగు సపరియలు అతనికి ఆహారం సమర్పించి ఇతనికి సంబంధించిన వాళ్ళు ఎవరైనా ఉంటే తీసుకువెళ్లగలరని తెలిపిన నాయకులు ఆరు బాగయ్య మాదిగ మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.

# క్రికెట్ బాల్ తగిలి అశ్విత్ రెడ్డి బాలుడి మృతి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో క్రికెట్ బాల్ తగిలి దారం అశ్విత్ రెడ్డి (10) బాలుడి మృతి గురువారం స్నేహితులతో కలిసి క్రికెట్ పాడిన అశ్విత్ రెడ్డి శుక్రవారం యధావిధిగా పాఠశాలకు వెళ్లాక తీవ్రంగా తలనొస్తుందని ఉపాధ్యాయులకు తెలిపాడు వెంటనే తల్లిదండ్రులకు సమాచారం అందించగా తండ్రి శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రికి తరలించడంతో తలలో రక్తస్రావం అవుతున్నట్లు గుర్తించి అత్యవసర వైద్య సేవ నిమిత్తం కరీంనగర్ తరలించారు చికిత్స పొందుతూ మంగళవారం కరీంనగర్ హైదరాబాదు లోని అపోలో హాస్పిటల్ లో బాలుడు మృతి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం రంగారావు పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి గత పది సంవత్సరాలుగా వేములవాడలో మెడికల్ షాప్ నిర్వహిస్తున్నాడు తెలుపారు.

# కోరెం అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్ష దినోత్సవాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం కొరెం అంగన్వాడి కేంద్రంలోపోషణ పక్ష దినోత్సవాలు కార్యక్రమం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్లు జుట్టు సుజాత రమ నిర్వహించారు అంగన్వాడి కేంద్రంలో 0-6 సంవత్సరాల పిల్లలకు వెయ్యి రోజుల వరకు అంగన్వాడి సెంటర్ లో ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని మరియు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని గర్భిణీ స్త్రీలకు బాలింతరకు పిల్లలకు అంగన్వాడి సెంటర్ ద్వారా ఇస్తామని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం తూకంలో వ్యత్యాసం..

**నష్టాలలో రేషన్ డీలర్లు..**
**రెండు కేజీల వరకు తరుగు..**
**మిల్లర్ల మాయాజాలమా..**
**అధికారుల తనిఖీలు నిర్లక్ష్యమా?**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 8

మునగాల:సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ రేషన్ డీలర్లకు తలనొప్పిగా మారింది.సంచుల్లో తరుగు వస్తుండటంతో రేషన్ డీలర్లు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో సంచికి రెండు కిలోల వరకు తగ్గుతుందని ఇప్పటివరకు దొడ్డు బియ్యం పంపిణీ చేయటంతో చాలామంది వినియోగదారులు తీసుకెళ్లటానికి ఆసక్తి చూపక డీలర్ల వద్దనే ఉండిపోవడం, లేకుంటే డీలర్లకే విక్రయించడంతో సంచుల్లో తరుగు వచ్చినా భరించారు. ప్రస్తుతం సన్నబియ్యం పంపిణీ చేస్తుండటంతో ప్రతి రేషన్ కార్డు దారుడుతీసుకెళ్తున్నారు.ఈ క్రమంలో బస్తాల్లో తూకం వ్యత్యాసం పై ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని డీలర్లు భావిస్తున్నారు. ధాన్యం మర పట్టిన తర్వాత బియ్యాన్ని సక్రమంగా తూకం వేయకపోవడంతో ఈ సమస్య నెలకొంది అని చెబుతున్నారు.

**ఒక్కో బస్తాకు రెండు కిలోల తేడా..**

వాస్తవంగా ఒక్కో సంచి తూకం 50.500 కిలోలు ఉండాలి. అయితే ఒక బస్తా తూకం వేయగా 48.360 కిలోలే ఉంటుందని డీలర్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఒక్కో సంచికి రెండు కిలోల నష్టం వస్తుంది. అంటే ఒక్క డీలర్లకు 100 సంచుల బియ్యం కేటాయిస్తే దాదాపు రెండు క్వింటాల తరుగు వస్తుంది.

# స్మార్ట్ సిటీ పనుల పురోగతిని వివరించిన కమిషనర్

**కేంద్ర మంత్రిత్వశాఖ ఆధ్వర్యం లో వీడియో కాన్ఫరెన్స్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ %డ% అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో ఢిల్లీ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే ప్రధాన కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దృశ్య మాధ్యమం ద్వారా నిర్వహించిన సమీక్ష లో కేంద్ర హౌసింగ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రి వర్యులు మనోహర్ లాల్ కట్టర్ పాల్గొని దేశ వ్యాప్తం గా కొనసాగుతున్న స్మార్ట్ సిటీ పనుల పురోగతిని ప్రాజెక్ట్ కొనసాగుతున్న తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరం లో స్మార్ట్ సిటీ కింద చేపట్టబడి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని కమిషనర్ మంత్రి కి వివరించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర స్మార్ట్ సిటీ పి ఎం సి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్ లో జరిగే జిల్లా పవర్ లిఫ్టింగ్ ఎంపికలను విజయవంతం చేయండి

**జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

హైదరాబాద్ రామంతపూర్ లో ఏప్రిల్ 18,19 తేదీలలో జరిగే క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ మరియు మే నెలలో 3,4 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి ఎక్విప్పడ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థాయి ఎంపిక పవర్ లిఫ్టింగ్ పోటీలను భద్రాచలం సిటీస్టైల్ జిమ్, అంబేద్కర్ సెంటర్ నందు రేపు నిర్వహించడం జరుగుతుంది.కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులందరూ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ పోటీలు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్, పురుషులు, మరియు మహిళలకు, అన్ని కేటగిరీలలో పోటీలు నిర్వహించబడును.ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారుడు వయస్సు ధ్రువీకరణ కొరకు , ఒరిజినల్ ఆధార్ కార్డును తీసుకొని రావలెను. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మరియు ఎడారి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపట్టిన అమృత్ 2.0 పథకం



నీలగిరివార్త ఎల్లారెడ్డి:-

ఈ సందర్భంగా ఏఈ ఈ మరియు డి ఈ అధికారులతో మదన్ మోహన్ మాట్లాడి, ప్రాజెక్టు పనుల పురోగతి, నాణ్యతపై సమగ్రమైన వివరాలు తెలుసుకున్నారు. పనులు వేగంగా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టంగా ఆదేశించారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఎల్లారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ ధరల తగ్గింపుకై ప్రజాఉద్యమం నిర్వహిస్తాం

**ప్రజలకు అండ ఎర్రజెండా**
**సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు**
**మిట్టగణుపుల ముత్యాలు**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 8




మునగాల:కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేనట్లయితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజాఉద్యమాలునిర్వహిస్తామని సిపిఎం జిల్లాకమిటీసభ్యులు మిట్టగణుపుల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, స్థానిక కోదాడ పట్టణం రంగా థియేటర్ చౌరస్తాలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈసందర్భంగాకార్యక్రమాన్ని ఉద్దేశించివారు మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ సామాన్యులపై రోజురోజుకు వంట గ్యాస్ ధరలు పెంచుతూ పేద మధ్యతరగతి రైతులపై మోయలేని భారాన్ని మోపుతుందని వారన్నారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ కింద 500 రూపాయలు సామాన్యుడు బ్యాంకు ఖాతాలో పడతాయని ఎన్నికల ముందు ప్రజలకు వాగ్దానం చేసిన ప్రభుత్వాలు నేటికీ 18 నెలలైనా ఆ వాగ్దానం అమలు చేయలేక పోగ తిరిగి గ్యాస్ ధరలు పెంచుతూ ప్రజలనుమోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ సీట్లు భారీగా పెంచుకొని పార్లమెంట్లో ఆధిపత్యంతో బిజెపి తన రాజకీయ ఎజెండాను అమలు చేయాలని చూస్తుందని, ఇట్లాంటి రాజకీయాలను ప్రజలు చూస్తూ ఊరుకోరని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రజల పక్షాన సిపిఎం పార్టీ రాజీలేని పోరాటాలు చేస్తుందని వారన్నారు.

ఈకార్యక్రమంలో పార్టీ టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, ప్రజా సంఘాలనాయకులు కలకొండ గురువయ్య, ఒట్టే యాదగిరి, గోవింద కృష్ణ, ఆర్ విజయ్, జి శ్రీను, ఎస్ కే సైదా, జానీపాషా, బాబు, వి శ్రీనివాస్, ఎం గురవయ్య, ఏ రవి, లక్ష్మణ్, మధు,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి క్రయ విక్రయాలకు పాల్పడుతున్న యువకుల అరెస్టు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు గంజాయిని కొనుగొలు సేవించిన మైనర్ బాలుడితో సహ మరో ఆరుగురుని హన్మకొండ పోలీసులు మంగళవారం అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 180గ్రాముల గంజాయితో పాటు ఒక సెలఫోన్, రెండు ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ ఈ కేసులో ప్రధాన నిందితులు భూపాల్ పల్లి జిల్లాకు చెందిన మోతే మణికంఠ(25), కోటగిరి రోహిత్(25)లు సులభంగా డబ్బు సంపాదించానికున్నారు. ఇందుకోసం నిందితులు ద్విచక్ర వాహనంపై ఒడిషా రాష్ట్రం కల్మీల గ్రామానికి వెళ్ళి అక్కడ నాగరాజు అనే వ్యక్తి వద్ద నిందితులు ఆర కిలో గంజాయి కొనుగోలు చేసారు. కోనుగొలు చేసిన గంజయిలో రోహిత్ కొంత మొత్తాన్ని తీసుకున్నాడు. మిగితా గంజయిని మరో నిందితుడు మోతే మణికంఠ నిన్నటి రోజున తన వద్ద వున్న గంజాయిని విక్రయించేందుకు హనుమకొండకు రావడంతో పోలీసులకు అందిన సమచారం మేరకు మోతే మణికంఠను హన్మకొండ పోలీసులు అదుపులో తీసుకొని బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో గంజాయిని గుర్తించి పోలీసులు నిందితుడిని పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం గంజాయి విృయించిన మరో నిందితుడు రోహిత్‌తో పాటు గంజాయిని కొనుగోలు చేసిన మైనర్ బాలుడితో పాటు మేకల అవినాష్, శనిగరపు అభిలాష్, కాంతాల రాజిరెడ్డి, ఓదెల అరుణ్‌లను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ఒడిషా చెందిన నాగరాజుతో పాటు, వడ్డేపల్లి ప్రాంతానికి చెందిన తాళ్ళపెల్లి చిన్ను ప్రస్తుతం పరారీలో వున్నారు. నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, ఎస్.ఐ పరుశురాములు, అడ్మిన్ ఆశోక్‌కుమార్, కానిస్టెబుల్ అనిల్,సతీష్,కిరణ్‌లను ఏసిపి అభినందించారు.

# ఎర్ర శ్రీకాంత్‌కు నివాళులు అర్పించిన సిపిఐఎం బృందం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



మధురైలో జరుగుతున్న అఖిలభారత మహాసభలో ప్రతినిధిగా పాల్గొంటూ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మృతదేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ ఎం బృందం సందర్శించి నివాళులర్పించారు. మంగళవారం ఖమ్మం ఆ పార్టీ కార్యాలయంలో ఉన్న సిపిఐ పార్థివదేహంపై సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కార్మిక రంగాలలో సుదీర్ఘ కాలం పని చేసిన ఎర్ర శ్రీకాంత్ పార్టీ పట్టణ స్థాయి నుండి రాష్ట్ర కమిటీ స్థాయి వరకు ఎదిగారని అన్నారు. ఉపక కార్మిక నేతగా కార్మిక సమస్యలపై పనిచేస్తూనే పట్టణ మధ్యతరగతి ప్రజల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు ఎర్ర శ్రీకాంత్ నిర్వహించారని గుర్తు చేశారు. ఉమ్మడి కమ్మ జిల్లాలో జరిగిన అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించిన ఎర్ర శ్రీకాంత్, మధురైలో జరుగుతున్న అఖిలభారత మహాసభలలో ప్రతినిధిగా పాల్గొంటూ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందటం దురదృష్టకరమని అన్నారు. అఖిల భారత మహాసభ సైతం ఎర్ర శ్రీకాంత్ మృతికి సంతాపం తెలియజేసిందని మహాసభలో తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకెళ్తూ మతోన్మాద బిజెపి పై రాజీలేని పోరాటాలు నిర్వహించడమే ఎర్ర శ్రీకాంత్ కి మనం ఇచ్చే నిజమైన నివాళి అని వారు స్పష్టం చేశారు. నివాళులు అర్పించిన వారిలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు బోల్లి వెంకటరాజు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఉపాధ్యాయులు ముందుకు రావాలి

**తాడ్వాయి మండల ఎంఈఓ రామస్వామి.**



తాడ్వాయి మండల కేంద్రంలో ఈ నెల 14వ తేదీ సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను మండల ఎంఈఓ రామస్వామి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామస్వామి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహం,అంబేద్కర్ యువజన సంఘాలు,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని మండలంలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.వేసవి కాలం కావడం వలన తలసేమియా చిన్నారులకు కావలసిన రక్తం దొరకకపోవడంతో చిన్నారులు ఎవరు ఇబ్బందులకు గురవుతున్నారని అంబేద్కర్ జయంతి రోజున ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

రాంజీ గోండుమావ నాటె మావ రాజ్
జననం
ఆసిఫాబాద్ జిల్లా
మరణం
ఏప్రిల్ 9 , 1860
నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి
ఇతర పేర్లు
మర్సుకొల రాంజీ గోండ్

రాంజీగోండ్ భారత ప్రథమ స్వాతంత్ర్య పోరాటం అంటేనే సహజంగా స్ఫురించేది 1857 సిపాయిల తిరుగుబాటు. ఆ పోరులో తెలంగాణ నేల కూడా భాగమైంది. అందులోనూ నిర్మల్ ప్రాంతం ప్రముఖంగా నిలిచింది. ఇక్కడ జరిగిన ఓ మహత్తర ఘటన. చరిత్రపుటల్లో ఎక్కడా లేకపోవడం శోచనీయం. భారత దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడు

రాంజీగోండు సహా వెయ్యిమంది వీరులను నిర్మల్‌లో ఒకే మర్రిచెట్టుకు ఉరితీయడం దేశ చరిత్రలోనే ఎక్కడా.. జరగని ఓ అతిపెద్ద ఘటన. అలాంటి వీరుడైన రాంజీని, ఆ వెయ్యిమందికి ఇప్పటికీ గుర్తింపు లేదు.

**ఉద్యమ జీవితం**

1836 -60 కాలంలో మధ్య భారతదేశంలో గోండ్వానా ప్రాంతంలో భాగమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీలకు మర్సుకోల రాంజీగోండు నాయకత్వం వహించేవాడు. మహారాష్ట్ర, ఒడిశా, మధ్య ప్రదేశ్, అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నివసించే అనేకమంది గిరిజన తెగల సమూహాలతో గోండ్వానా రాజ్యం ఉండేది. ఇది బ్రిటిష్ పాలకులు రాక పూర్వమే ఏర్పడింది. గోండుల పాలన సా.శ. 1240%-%1750 వరకు సుమారు 5శతాబ్దాలపాటు కొనసాగింది. 9మంది గోండురాజులలో చివరివాడైన నీల్‌కంఠ్‌షా (సా.శ. 1735%-% 49) ని మరాఠీలు బంధించి చంద్రాపూర్‌ను ఆక్రమించుకున్నారు. దీంతో గోండ్వానా ప్రాంతం మరాఠీల ఆధీనమైంది. అనంతర కాలంలో ఈ ప్రాంతాన్ని ఆంగ్లేయులు దక్కించుకున్నారు. అప్పటి నుంచి గోండులపాలన అంతమై, ఆంగ్లేయులు, హైదరాబాద్ నైజాం పాలన ఆరంభమైంది. వీరి దౌర్జన్యాలు ఊర్లను దాటి

రాంజీ నాయకత్వంలో వెయ్యిమంది రోహిల్లాలు, గోండులు కలిసి నిర్మల్ సమీపంలోని అడవులు, కొండలు, చెరువులను ఆధారంగా చేసుకుని బ్రిటిష్, నైజాం పాలకులను ముప్పతిప్పలు పెట్టి, గొలుసుకట్టు చెరువుల నీళ్లు తాగించారు. నిర్మల్ కలెక్టర్ హైదరాబాద్‌లోని రెసిడెంట్‌కు సమాచారం ఇచ్చాడు. అతను ఆదేశాల మేరకు కర్ణాటక ప్రాంతంలోని బళ్లారిలో గల స్వదేశీదళం కల్నల్ రాబర్ట్ ఆధ్వర్యంలో నిర్మల్ ప్రాంతానికి చేరుకుంది. వారు ఆధునిక ఆయుధాలతో వచ్చినా రెండుసార్లు ఆదివాసీ వీరులు ఇక్కడి భౌగోళిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని ఓడించారు. ఈప్రాంతంలో వీరిని ఓడించడం కష్టమని ఆనాటి పాలకులు దొంగదెబ్బతీసి, గోదావరినది సమీపంలోని సోన్ ప్రాంతంలో రాంజీగోండుతో సహా వెయ్యిమందిని పట్టుకున్నారు. వారందరినీ ఈడ్చుకుంటూ తీసుకువచ్చి, నిర్మల్ శివారులో ఉన్న ఊడలదిగిన మహా మర్రిచెట్టుకు ఉరితీశారు. ఈఘటన 1860 ఏప్రిల్ 9న జరిగింది. అలా.. వెయ్యిమందిని ఉరితీసినందునే ఆ మర్రిచెట్టు వెయ్యిఉరుల మర్రిగా పేరొందింది. ఆచెట్టు 1995లో గాలివానకు నేలకొరిగింది. కొన్ని శతాబ్దాలుగా రాంజీగోండ్



పోరాటాన్ని, వెయ్యిమంది అమరుల త్యాగాల్ని ఏ పాలకుడూ గుర్తించలేదు. తెలంగాణ ఉద్యమం సమయంలో పలు సంఘాల నాయకులు కలిసి నిర్మల్ పట్టణంలో చైన్‌గేట్ వద్ద రాంజీగోండు విగ్రహం, వెయ్యిఉరుల మర్రి సమీపంలో ఓ అమరవీరుల స్థూపాన్ని నిర్మించారు. గతంలో నిర్మల్‌లో రాంజీగోండు పేరిట మ్యూజియం, అమరుల స్మారకార్థం ఓ అమరధామం నిర్మిస్తామని చెప్పినా.. అమలుకు నోచుకోలేదు. 2021 సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హెూంశాఖమంత్రి అమిత్‌షా నిర్మల్ వచ్చారు. ఇక్కడి రాంజీగోండు సహా వెయ్యిమంది అమరులకు నివాళులర్పించారు. దీంతో రాంజీసహా వెయ్యిమంది అమరుల ప్రాణత్యాగాల చరిత్ర ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కానీ.. ఇప్పటికీ వారి స్మారకార్థం ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. చరిత్ర పుటల్లో, పాఠ్యపుస్తకాల్లో ఎక్కడా.. వారికి చోటివ్వకపోవడం శోచనియం.

# వెలగొండ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణానికి తహశీల్దార్, సీఐకి ఆహ్వానం




ముదిగొండ, నీలగిరి వార్త ఏప్రిల్ 8:

ముదిగొండ మండల పరిధిలోని అమ్మపేట గ్రామం వద్ద వెలుగొందుతున్న ప్రాచీన పవిత్ర క్షేత్రము వెలగొండ వేంకటేశ్వర స్వామి ఆలయం. ఇక్కడ స్వామివారు అలమేలు మంగ, పద్మావతి దేవి సమేతంగా స్వయంభువుగా ఆవిర్భవించడం విశేషం. భక్తులు ఈ ఆలయాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో సందర్శిస్తుంటారు.ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సన్నాహాలు ప్రారంభించింది. ఈ మేరకు ఏప్రిల్ 12వ తేదీ శనివారం రోజున గుట్టపై వెలసిన స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.ఈ ఉత్సవానికి ప్రత్యేక ఆహ్వానంగా ముదిగొండ తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ కు, ముదిగొండ సీఐ మురళీ కి ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు పవనా చార్యులు, ఫౌండ్రి ట్రస్ట్ సభ్యుడు గుంటూరు శేషా చార్యులు, గ్రామ పెద్దలు నెల్లూరు ఉపేందర్ రావు, నల్లమోతు రమణలు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆలయానికి మేలు జరగాలని, ఉత్సవాలు వైభవంగా జరిగేలా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వారు ఆకాంక్షించారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

హనుమకొండ సి బి ఎస్ ఇ శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు.పాఠశాలలో %ఖఖ+% మరియు 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థులకు ఒక మరుపురాని జ్ఞాపకంగా ఉంటుందని, అదేవిధంగా విద్యార్థులు ఇప్పటివరకు ప్రైమరీ విద్యను అభ్యసించి, ఉన్నత తరగతికి వెళ్లడం జరుగుతుందని.కాబట్టి పిల్లలకు ఈ గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది సహజంగా డిగ్రీ పట్టా పొందిన వారికి ఏర్పాటు చేస్తారని, కానీ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఈ గ్రాడ్యుయేషన్ అనేది యూకేజీ నుంచి ఒకటవ తరగతి వెళ్లే విద్యార్థులకు అదేవిధంగా ఐదవ తరగతి నుండి ఆరవ తరగతి వెళ్లే విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఒక మరుపురాని అనుభవంగా ఉండాలని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య,డీజీఎం చేతన్, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి, డీన్ శ్రీరామ్ ప్రసాద్, ప్రైమరీ ఇంచార్జ్ షాహిన్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ అర్హులకు కేటాయించాలి



ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు.

ఎల్లారెడ్డి పట్టణంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు కేటాయించాలని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ కుమార్, మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, సింగిల్ విండోల్ చైర్మన్ ఏగుల నరసింహులు, మాజీ కౌన్సిలర్ ఎరుకల సాయిలు, డైరెక్టర్ సత్యానారాయణ, దేవదాస్, బర్కత్, పృథ్వీరాజ్, పౌల్ పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.